


# భయంనీడబి

ఎస్. రంగాచారి

గ్లాసుల్లో బీర్ పోసుకొని, కొంచెం బ్రాందీ కలిపాడు — వెంకట్‌రావు పచ్చగా ఉన్న కషాయం బ్రాందీ కలపటంతో రంగు మారింది కళ్ళు మూసికొని చిన్నగా తాగటం మొదలు పెట్టారు వెంకట్‌రావు, అతని స్నేహితుడు రాజారావు

"త్రాగటంవలన మనశ్శాంతి వస్తుందా?" — వెంకటరావు అన్నాడు

"కాస్సేపయినా మన బాధని మరచి పోవచ్చు" — అన్నాడు రాజారావు

"తరువాత మన సమస్యలు మళ్ళీ మొదలయ్యేవే కదా?"

"ఆ.."

"మరి ఎందుకు తాగడం?"

"కొంత సేపయినా మనశ్శాంతి ఉంటుంది కదా"

కొంచెం కొంచెం మైకం క్రమ్ముతుంది. గతంలోని జ్ఞాపకాల నీడలు యిరువురి మనసులపై మళ్ళీ ప్రసరిస్తున్నాయి తెగిపోయిన కలల్లా యిద్దరి మనసుల్లో నూ ఎవేవో ఆలోచనలు కలుగుతున్నాయి

"రాజారావూ, నీవెవరినైనా ప్రేమించావా?— అన్నాడు వెంకటరావు"

కొచ్చింది

"ఇంతకీ నీ ప్రేమ ఫలించిందా?"
అన్నాడు వెంకటరావు

"ప్రేమ ఫలించిందని చెప్పలేను గాని ఆమెను నేను చాలా సార్లు కలిశాను — పెళ్లి మాత్రం చేసుకోలేదు"

"ఎందుకని?"

"చేసుకోవాలనుకొన్నాను. కాని మాది ఆమెది ఒకే కులం కాదు. పైగా తర్వాత ఆమెకు నేను కాక మరొకరితో అక్రమసంబంధం ఉన్నట్లు తెలిసింది"

"మరి ఏది సక్రమ సంబంధమూ?"

"నేను అలానే అనుకొన్నాను. కాని కొద్దికాలంలోనే ఆమె మీద ఇంకా గాఢంగా నాయిష్టం యింకా పెరిగిపోయింది —"

"కారణం?"

"ఆమె ఎవరితోనో తిరగడం"

"తిరిగినంతమాత్రాన ఆమెకు వాళ్ళతో అలాంటి సంబంధముందని ఎందుకనుకున్నావు..?"

"నాతోటి ముఖాముఖంగా ఉంటున్నది కాబట్టి"

"మరిప్పుడు మంచిగా వుంటే పెళ్ళి చేసుకొనే వాడివా..?"

"లేదు"

"కారణం"

"ఆమె క్యారెక్టర్ లెస్ ఫెలో అని భయం..."

గ్లాసుల్లో మళ్ళీ బీర్ పోశాడు వెంకట్రావు. రాజారావు గ్లాసులో బ్రాంది కొంచెం బాగా ఒలిపాడు. వెంకట్రావుకంటె రాజారావు కొంచెంఎక్కువగానే తాగాడు. వెంకట్రావు రాజారావును ఎన్నో విషయాలు అడగాలనుకొన్నాడు. కాని అతనికి కూడా మత్తుగానే ఉంది.

"సరే! ఆ విషయం పోనియ్! ఆ ప్రేమల గొడవ నీ కెందుకులేగాని — వెంకట్రావ్

## పతంగ పందాలు

—ఎ. జ్ఞానేశ్వరరావు,

ధరల పతంగాలు పైపైకి
సామాన్యుడు పోరాడుతున్నాడు
కరెన్సీ దారాల చిక్కుముడులలో
తప్పక ఓడిపోతున్నాడు
మిన్నంటి ఎగిరి మెరుస్తూ
బలిసిపోతున్నాయి ధరలు,
కరువనే దీర్ఘ రోగంతో
బక్కచిక్కిపోతున్నాడు
సామాన్యుడు
విస్ఫుత్తుకంటే పెరగంగా పోతూ
వికటాట్టహాసం చేస్తున్నాయి ధరలు
ఆ వెగాన్ని తట్టుకోలేక
అలిసిపోతున్నాడు సామాన్యుడు
గెలిచాయి ధరలు మరోసారి
గల్లగా చతికలపడ్డాడు సామాన్యుడు
కల్లయిక తను గెలవటం
అనుకున్నాడు

నీవు త్రాగుడుకు ఎందుకలవాటయ్యావు?"

"రాత్రిపూట నిద్రరాదు."

"ఎందుకు?"

"ఆలోచనలు."

"దేన్ని గురించి?"

"జీవితం గురించి"

"జీవితం గురించి ఆలోచించటమేమిటి?"

"జీవితం అంటే భార్యా పిల్లలు — అప్పులు, స్నేహితులు అధికారులు — మర్యాదలు వీటి గురించి"

"త్రాగుడు మానేద్దామనుకుంటున్నావా?"

"అనుకోవటం మాత్రమే జరుగుతోంది—

త్రాగుడు మానేయలేక పోతున్నాననే బాధ మరింత త్రాగుడు ఎక్కువ కావటానికి కారణమవుతుంది "

"స్నేహితుల గురించి నీవేమనుకొంటున్నావు?"

"నాకు నిజమైన స్నేహితులు ఎంతమంది ఉన్నారని "

"మరి; నీ భార్య గురించి "

"ఆమెకు నిజంగా అభిమానం ఉందా . అని "

"మరి నీకుందా ?"

"అప్పుడప్పుడు ఉన్నట్టే అనిపిస్తుంది

"పిల్లల గురించి ఏమి ఆలోచిస్తావు?"

"వాళ్ళ చదువులు–కట్నాలు–వీటికి డబ్బు ఎక్కడినుంచి తేవాలని? ఎన్ని లంచాలు తీసికొన్నా ఆదాయం చాలటంలేదు "

"వీటన్నిటిని ఆలోచించి – ఆలోచించి – నిద్రరాక త్రాగటం – త్రాగడంవల్ల అప్పులు పెరగడం – అప్పులు పెరిగాయే అన్న బాధవల్ల మళ్ళీ త్రాగడం – ఆలోచిస్తున్న కొద్దీ భయంగా ఉంది చివరిసారిగా మళ్ళీ వెంకటరావే రెండు గ్లాసుల్లోనూ మిగిలిన బీర్ పోసాడు

రాజారావు అతి కష్టం మీద త్రాగి – వెంకట్రావుతో

మర్యాదల గురించి ఆలోచిస్తున్నానని అన్నావు అదేంటి?

"నేను మా ఆఫీసర్‌కి పెట్టే నమస్కారం నాతోపని ఉండి వచ్చేవాళ్ళు నాకు పెట్టే నమస్కారాలు వీటికో ఎంత సంస్కారం ఉందని ?

"మరి ఏం నిర్ణయించుకొన్నావు ?

"ఆఫీసర్‌కు నమస్కారం పెట్టొద్దనుకున్నాను – నేను వీలయినంత వరకు నమస్కారాలు పెట్టించుకోవదనుకున్నాను.

"అయితే "

భయమేసింది – ఆఫీసర్‌కు నమస్కారం పెట్టకుండా ఉండలేకపోతున్నాను. నాకు పెట్టే నమస్కారాలను కూడా తప్పించుకోలేక పోతున్నాను – ఇంతెందుకు – యిప్పుడు మనిద్దరం ఈ బీర్ షాపులోకి వచ్చాము బిల్లు నన్నే చెల్లించమంటావా అనే భయం బాగా పీడిస్తుంది— రాజారావుకు వెంకట్‌రావు అన్న ఆ చివరిమాటలు వినబడలేదు – అతడు బాగా మత్తులో ఉన్నాడు– వెంకట్‌రావు రాజారావు ముఖంలోకి చూశాడు– భుజం తట్టిలేపాటు– రాజారావు తనమత్తు కళ్ళను తెరిచాడు

"పోదాంపా, " అన్నాడు వెంకట్‌రావు

"బిల్లు ఎంతయింది ? రాజారావు ప్రశ్నించాడు

"ముప్ఫయి రూపాయలయిందని యిప్పుడే వెయిటర్ చెప్పిపోయాడు

"ఇదిగో యిప్పు అని మూడు పదిరూపాయలనోట్లు లెక్కపెట్ట యిచ్చాడు రాజారావు —"

"బిల్లు భయం పోయిన వెంకట్‌రావుకు చాలా రాత్రయినందుకు భార్య తిడుతుందేమో అన్న భయం పట్టుకుంది గంటలో ముప్ఫయి రూపాయలు ఖర్చుఅయినాయే అన్న భయంకలిగింది రాజారావుకు– ఆ తరువాత కొద్దిసేపటికే బార్ షాపు నుండి రెండు భయం నీడలు కదలి వెళ్ళాయి –

